RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 260 పేజీలు - 08 బుధవారం 13 ఆగస్టు 2025

## మా జోలికొస్తే రిలయన్స్ రిఫైనరీ పేల్చేస్తాం: పాక్ సైన్యాధిపతి హెచ్చరిక



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** పాకిస్థాన్ సైన్యాధిపతి జనరల్ ఆసిమ్ మునీర్ మరోసారి అమెరికా గడ్డపై నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రేలాపనలు చేశారు. భవిష్యత్తులో ఎటువంటి సైనిక ఘర్షణలు జరిగినా గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన చమురు శుద్ధి కర్మాగారాన్ని క్షిపణులతో పేల్చివేస్తామని మునీర్ తాజా హెచ్చరికలు చేశారు.



## తెలంగాణకు భారీ వర్ష సూచనతో

# అప్రమత్తం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 12:** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## బీహార్ ఓటర్ల జాబితా

# సవరణ

- విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు
- వివరాలతో సిద్దంగా ఉండాలని ఆదేశం
- ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన మిగతా2లో...



## మూడు రాష్ట్రాల్లో సెమి కండక్టర్

# ప్రాజక్టుల ఏర్పాటు

### ఎపి,ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం

### రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** ఎపిలో సెమి కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది.దేశంలో నాలుగు కొత్త సెమి కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమి కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ. 4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ. 5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మిగతా2లో...




## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు మిగతా2లో...

## నిరాధార ఆరోపణలతో

# ప్రతిష్టకు భంగం

### బండి సంజయ్‌కు కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 12:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ మిగతా2లో...



## పులివెందులలో ముగిసిన పోలింగ్

### ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా పోలీసుల చర్యలు

**తొలి అక్షరం/పులివెందుల, ఆగస్టు 12 :** వైఎస్‌ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్నవారిని ఓటు- హక్కు మిగతా2లో...


2లో

## మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం

- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్

# కేసుల పరిష్కారం

### ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు

### ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** నెలాఖరు లోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా మిగతా2లో...

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేత




**తొలి అక్షరం/నాగర్‌కర్నూల్,ఆగస్టు 12 :** శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద కొనసాగుతుంది. దీంతో సోమవారం నాలుగు గేట్లు పది అడుగుల మేర ఎత్తి నాగార్జున సాగర్ వైపుకు ఒక లక్ష 8 వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 65 వేల క్యూసెక్కుల నీటిని మిగతా2లో...

## గోషామహల్ స్టేడియంలో

# ఉస్మానియా ఆస్పత్రి

- ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్
- ప్రభుత్వానికి కోర్టు నోటీసులు




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్ 12:** గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయిం చారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మిగతా2లో...

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

### లంచం తీసుకుంటుండగా పట్టివేత



**తొలి అక్షరం/వికారాబాద్,ఆగస్ట్ 12:** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా మిగతా2లో...

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు.దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

## పులివెందులలో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకునేందుకు అధికారులు అనుమతించారు. రెండు చోట్లా 11 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తెదేపా, వైకాపా మధ్యే జరిగింది. పులివెందులలో తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి (తెదేపా), ఇరగం రెడ్డి (వైకాపా) తలపడ్డారు. పులివెందులలో 15, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదిలావుంటే పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందులలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు. వైకాపా పాలనలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవన్నారు. పులివెందుల,ఒంటిమిట్టలో11 నామినేషన్‌లువచ్చాయని, వైకాపాకి 11 లక్కీ నంబర్ అని వ్యాఖ్యానించారు.

## మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం

● తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**తొలి అక్షరం/విశాఖపట్టణం,ఆగస్టు 12 :**మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. బుధవారం నాటికి ఇది అల్ప పీడనంగా బలపడే అవకాశం ఉంది. ఆరు రోజులపాటు- ఏపీకి విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.. నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. రేపు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లా రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వెల్లడించింది.మరోవైపు అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత 5-6 రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వానలతో దాదాపుగా అన్ని జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వరదలకు చెరువులు, జలాశయాలు నిండిపోయాయి. మరోవైపు రహదారులపై వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వర్షాలకు హైదరాబాద్ నగర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రయాణికులు గంటల పాటు- ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగర వాసులకు ఓ సూచన చేశారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా ఎలాన్ చూసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ఎలాన్ చేసుకోవాలని ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరిం చాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నా యని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

వదులుతుండగా మొత్తం 1 లక్ష 78 వేల క్యూసెక్కులు నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. ఎగువ జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 99 వేల క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 52 వేల క్యూసెక్కులు, హంద్రీ నది ద్వారా 5 వేల 640 క్యూసెక్కుల చొప్పున శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి చేరుతుంది. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నారాయణ పూర్ నుంచి 1 లక్ష 5 వేల క్యూసెక్కులు చేరుతుండగా జూరాల పది గేట్లను ఎత్తి శ్రీశైలం వైపుకు 68 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 36 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల బ్యారేజికి 60 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 13 గేట్లను ఒక మీటర్ చొప్పున ఎత్తి శ్రీశైలం వైపుకు వదులుతున్నారు. వరద మరో వారం రోజుల పాటు ఇదే మోతాదులో వచ్చే అవకాశాలు ఉన్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

(మొదటి పేజీ తరువాయి)

పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పిదాలని సరిదిద్ద వచ్చున్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

(మొదటి పేజీ తరువాయి)

రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు- చేసినట్లు- అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**తొలి అక్షరం/కామారెడ్డి,ఆగస్ట్12:** స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి. కవల సోదరుల మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

## సింగూర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద

**తొలి అక్షరం/పుల్కల్: ఆగస్ట్12:**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టుకు వరద వచ్చి చేరుతోంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ఫ్లో 5170 క్యూసెక్కులు వచ్చి చేరగా, సాయంత్రానికి వరద భారీగా కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 21.997 టీఎం సీల నీరు నిల్వ ఉంది. అందులో సింగూరు ఎడమ కాల్వ ద్వారా 60 క్యూసెక్కులు, తాలెల్మ ఎత్తిపోతల పథకానికి 33 క్యూసెక్కులు, హెచ్ఎండబ్ల్యూఎస్కు 80 క్యూసె క్కులు, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసె క్కులు ఆవిరైపోతున్నదని పాజెక్టు డిఈ నాగరాజు తెలిపారు. దిగువకు వెళ్తున్న వరద 633 ఉంటుందని దిగువ ప్రాంతాన మత్స్యకారులు గాని పశు కాపరులు కానీ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# లంబాడీల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

● టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 12:** గిరిజన లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూర్ పట్టణంలోని 5వ వార్డు బంజారా నగర్ (దుబ్బతండ) లో సోమవారం రాత్రి తీజ్ పండుగ వేడుకలను తండావా సులు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గిరిజన మహిళల తో కలిసి నృత్యం చేశారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.తీజ్ పండుగ గిరిజన సంప్రదాయం, భక్తి భావం, క్రమశిక్షణతో పాటు అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. భారత దేశంలో మొట్టమొదటిసారిగా వ్యవసాయాన్ని కనిపెట్టి ఆహారాన్ని పండించిన లంబాడ బంజారాలు జరుపుకునే అతి ముఖ్యమైన పండగ తీజ్ అని అన్నారు. గోర్ బంజారా సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా జరిపి జాతి ఐక్యతను చాటాలన్నారు

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

● బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టాప్పో




**తొలి అక్షరం/కేసముద్రం, ఆగస్టు 12 :** కేసముద్రం మండలంలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్, లెనిన్ వత్సల్ టాప్పో,ఉప్పరపల్లి క్రాస్ లో గల తనిఖీ ఓలం భస్వారాజం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి, షాప్ లో గల యూరియా నిలువలను తనిఖీ చేయడం జరిగింది, వారు స్టాక్ రిజిస్టర్, బ్యాలెన్స్, పి ఓ ఎస్ మిషన్ బాలన్స్, గోడం బ్యాలెన్స్, స్టాక్ బోర్డు వివరాలు ఇన్వాయిస్లను తనిఖీ చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరైనా యూరియా ను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు, రైతులకు పిఓఎస్ మిషను మరియు ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే యూరియాను, ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు కోరారు, కేసముద్రం మండలంలో ప్రైవేటు దుకాణాల వద్ద 90 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు, నానో యూరియాను పైపాడుగా పిచికారి చేసి వివిధ పంటలలో మంచి పంట దిగుబడులను పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ కే సముద్రం శ్రీ వివేక్ గారు ,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న గారు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీ మురళీధర్ రాజ్ గారు, ఎంపీ ఓ శ్రీ హరి ప్రసాద్ గారు గారు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కె రవివర్మ పాల్గొన్నారు

## చల్లా లక్ష్మి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

● నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందినకాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపి రెడ్డి వారి తల్లి చల్లా లక్ష్మి అనారోగ్యంతో మరణించగా, మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బనోత్ సింగులాల్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్.కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, రామలయ కమిటి చైర్మన్ కొమ్మరెడ్డీ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,మండల ఉప అధ్యక్షులు పోలిశెట్టి భాను, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మరాబోయిన రమేష్, దొడ్డ విజయ్, చల్లా శ్రీపాల్ రెడ్డి,మెర్గు విజయ్,మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అఫ్జల్,గుంటుపల్లి ప్రభాకర్ రావు,బత్తుల సుబ్బారెడ్డి ,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్,వజ్రాల శేఖర్ రెడ్డి,మోతె విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా లక్ష్మమ్మ కు నివాళులర్పించిన పిఏసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 12:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన చల్లా పాపిరెడ్డి వారి, మాతృమూర్తి చల్లా లక్ష్మి , మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న. నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గరికపాటి కృష్ణారావు, కారింగుల సురేష్, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఈదునూరి వెంకన్న, గరికపాటి శ్రీనివాస్, గై శోభన్, రామారపు భద్రయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

● లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్. సుధాకర్ రెడ్డి

● కేసముద్రం లయన్స్ క్లబ్ - నూతన భవన ఆవిష్కరణ, కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం





**తొలి అక్షరం/కేసముద్రం, ఆగస్టు 12 :** ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు చురుకుగా పాల్గొనాలని, నిరుపేద ప్రజల అవసరాలు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడం మన లయన్స్ క్లబ్ అసలైన ధ్యేయమని ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి అన్నారు. కేసముద్రంలో నూతనంగా నిర్మించిన లయన్స్ భవన్ ను ఆయన సోమవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం 21వ కమిటీ ఇన్స్టాలేషన్ వేడుకను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రెండోసారి మామిడి అశోక్, కార్యదర్శిగా డా.బానోతు మోహన్ నాయక్, కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్ తోపాటు కమిటీ బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసముద్రంలో లైన్స్ క్లబ్ భవనాన్ని నిర్మించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అనంతరం లయన్స్ భవన్ కోసం స్థల దాతలు, సహకారం అందించిన డాక్టర్ కటకం చంద్రశేఖర్, చిర్ర యాకాంతంగౌడ్, మామిడి అశోక్, మారం సమ్మిరెడ్డిచిన్నాల కట్టయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.హరికిషన్ రెడ్డి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. కె.రాజేందర్ రెడ్డి, జిఎంటి మెంబర్స్ శారద, రేవూరి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ప్రకాశం, డాక్టర్ పాలడుగు కిరణ్ కుమార్, జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, రీజనల్ చైర్మన్ సుభాష్, అనుముల వెంకటేశ్వర్లు, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.చంద్రశేఖర్, ప్రోగ్రామ్ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్, కో-చైర్మన్ చందా గోపీ, కరివేదుల కృష్ణారెడ్డి, రావుల నవీన్ రెడ్డి, లక్కాకుల సత్యనారాయణ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వర్షాలు ఉన్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాగులలో కాలువలలో జాగ్రత్తగా ఉండాలి, సెల్ఫీలకు దూరంగా ఉండాలి,,**

**అత్యవసరమైతే 100కు డైల్ చేయండి**

**మహబూబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్**



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 12:** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని, మండలం లోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మండలం కేంద్రంలోని పలు వట్టేవాగుల ప్రవాహలా వద్ద తాసిల్దార్ సిబ్బంది అప్రమత్తత

● నెక్కొండ మండల తాసిల్దార్ వేముల రాజ్ కుమార్







**తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వట్టే వాగు ప్రవాహంలో నెక్కొండకు పలు గ్రామాల ప్రజల యొక్క రాకపోకల పరిస్థితి రాకపోకలు బంద్ అయ్యే పరిస్థితి ఇలాగే కొనసాగితే వరద ఉధృతికి నెక్కొండ నుండి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి పెట్రోల్ బంకుల దగ్గర మళ్లీ గత సంవత్సరం మాదిరిగా రోడ్డు కొట్టుకుపోయే పరిస్థితి పొంచి ఉంది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ముందస్తుగా నిత్యవసర వస్తువులు మంగళవారం కొనుగోలు చేశారు. అలాగే నెక్కొండ నుండి అలంకాని పేట, వెంకటాపురం, తోపనపల్లి, అప్పలరావుపేట, గ్రామాలకు వెళ్లి రహదారిలో చాలా చెరువుల మత్తడి నీటి ప్రవాహాలను దాటుకొని ప్రజలు వెళ్లాలి. పరిస్థితి ఇలాగే కొనసాగి మంగళవారం రాత్రి కూడా వర్షం కురిస్తే మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం పొంచి ఉంది. చంద్రుగొండ,పనికర అమీన్ పేట, చిన్నకోర్పోల్, సూరిపల్లి వాళ్ళు రహదారులకు వట్టే వాగు పొంగుతున్న క్రమంలో నెక్కొండ మండల తాసిల్దార్ మరియు సిబ్బంది వట్టే వాగుల వద్ద ప్రజలందరినీ అప్రమత్తతో రాకపోకలను నిలిపివేయడం జరిగింది . వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ఎమ్మార్వో వేముల రాజకుమార్ మరియు సిబ్బంది చుట్టుపక్కల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ఎవరిని నీళ్ల ప్రవాహం లోకి రానివ్వకుండా పలు జాగ్రత్తలు చేపట్టడం జరిగింది.

# కాశిరెడ్డి గూడ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు

**సీసీ కెమెరాల దాత కిరణ్ కుమార్‌ని స్థానిక పోలీస్ అధికారులు అభినందించారు**





**తొలి అక్షరం/ఫరక్ నగర్, ఆగస్టు 12:** రంగారెడ్డి జిల్లా ఫరక్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ గ్రామంలో గ్రామ ప్రజలు మరియు యువకుల సహకారంతో ఏర్పరిచిన సిసి కెమెరాల ప్రారంభవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ ,సీఐ విజయ్ కుమార్,ఎస్ఐ రాజేష్ పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేర నిరోధనలో మరియు పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర ప్రత్యేకమని, మండలంలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయించిన దాత కిరణ్ కుమార్ ని స్థానిక పోలీస్ అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలను మరియు యువకులను పాలొగొన్నారు.

## ఎస్సై మురళీధర్ రాజు ఆధ్వర్యంలో బాంబ్స్ స్కార్డుతో తనిఖీలు...





**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 12:** మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసముద్రం పట్టణం మరియు ఇంటి కన్నె లోని రద్దీ గల ప్రదేశాలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ మరియు వ్యవసాయ మార్కెట్ కేసముద్రం ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ముందస్తు తనిఖీలు నిర్వహించి నట్లు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు తెలియజేశారు . ఈ తనిఖీల్లో బాంబు స్క్వాడ్ బృందం , స్పెషల్ పార్టీ మరియు , పి.ఎస్.ఐ,నరేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వట్టేవాగు ప్రవాహంలో హనుమాన్ టెంపుల్.



**తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వట్టే వాగు ప్రవాహంలో నెక్కొండ పంచముఖ హనుమాన్ దేవాలయం. పరిస్థితి ఇలాగే కొనసాగితే వరద ఉధృతికి నెక్కొండ నుండి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి పెట్రోల్ బంకుల దగ్గర మళ్లీ గత సంవత్సరం మాదిరిగా రోడ్డు కొట్టుకుపోయే పరిస్థితి పొంచి ఉంది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ముందస్తుగా నిత్యవసర వస్తువులు మంగళవారం కొనుగోలు చేశారు. అలాగే నెక్కొండ నుండి అలంకాని పేట, వెంకటాపురం, తోపనపల్లి, అప్పలరావుపేట, బంజరపల్లి, చంద్రుగొండ, పనికిర గ్రామాలకు వెళ్లి రహదారిలో చాలా చెరువుల మత్తడి నీటి ప్రవాహాలను దాటుకొని ప్రజలు వెళ్లాలి. పరిస్థితి ఇలాగే కొనసాగి మంగళవారం రాత్రి కూడా వర్షం కురిస్తే మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం పొంచి ఉంది

## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవంలో జెండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/వేములపల్లి, ఆగస్టు12:** ఏఐఎస్ఎఫ్ స్థాపించి 90 సంవత్సరాలు నిండిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోఏఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి జిల్లా యాదగిరి జెండా ఆవిష్కరించారు, ఆయన మాట్లాడుతూ మాతృభూమి విముక్తికై పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని భారతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థి అమరవీరులు బలిదానం చేసినా ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు, నేటికీ విద్యార్థుల పక్షాన నిలబడి హాస్టల్ స్కూల్స్ కాలేజీలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని నిరంతరం విద్యార్థుల పట్ల పోరాటాలు నిర్వహిస్తున్నది ఏఐఎస్ఎఫ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యశ్వంత్ బొస్క పరమేష్ శివశంకర్ కార్తీక్ లోకేష్ సాత్విక్ ఇర్ఫాన్ మనీ గణేష్ మనోజ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** హర్ ఘర్ తిరంగ" అనేది ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా దేశభక్తిని ప్రతిబింబించేందుకు ప్రారంభించబడిన గొప్ప జాతీయ కార్యక్రమం.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం దీని ప్రధాన ఉద్దేశం – ఇది మన స్వాతంత్ర్య సమరయోధులకి ఘనమైన నివాళిగా నిలుస్తుంది.మన మువ్వన్నెల జెండా ప్రతి రంగు ఓ గొప్ప సందేశాన్ని అందిస్తోంది: కాషాయ రంగు – ధైర్యం, ఆధ్యాత్మికత, త్యాగనిరతి. తెలుపు రంగు – శాంతి, స్వచ్ఛత, సత్యం.ఆకుపచ్చ రంగు – నమ్మకం, అభివృద్ధి,సస్యసమృద్ధి. అశోక చక్రం – ధర్మం, న్యాయం, నిజాయితీ, పురోగతి. వందేమాతరం.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామంలో అనారోగ్య కారణంగా ముప్పిడి లక్ష్మయ్య మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ?5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుమారులు ముప్పిడి చంద్రయ్య,సాయిలులకి అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ముద్దసాని లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ లు బద్దం వెంకట్ రెడ్డి,పంజాల స్వామి, నాయకులు ముప్పిడి రాజయ్య,ముప్పిడి స్వామి, పంజాల మహేష్,గంగారం సాయి, ముప్పిడి సాయి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పైరవీల డిప్యూటేషన్లను రద్దు చేయాలి..!

- ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి.!
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్
- అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుల ఆందోళన..!



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో రాజకీయ నాయకుల పైరవీలతో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారుల కార్యాలయాల నుండి కొందరు ఉపాధ్యాయులు ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో డిప్యూటేషన్లతో గ్రామీణ గిరిజన ప్రాంతాలను వదిలి హైదరాబాద్ పట్టణ ప్రాంతాలకు క్యూ కడుతున్నారని దాంతో గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులు విద్యా నష్టపోతున్నారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ జిల్లేడు చౌదర్ గుడా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ముందు ప్లాక్ కార్డులతో ఆందోళనకు దిగారు చౌదర్ గూడ మండలం మొదలుకొని కొందుర్గు ఫరూక్ నగర్ నందిగామ కొత్తూరు మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అక్రమ డిప్యూటేషన్ల పరంపర కొనసాగుతుందని దీనికి రాజకీయ నాయకుల పైరవీలే కారణమని మరియు ఉపాధ్యాయుల అమ్యామ్యాల పర్వంతోనే అక్రమ డిప్యూటేషన్ల పర్వం కొనసాగుతుందని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికే ఇచ్చిన డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానిబంధనలను తుంగలో తొక్కుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్ ప్రవీణ్ మనీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూతురు జన్మదినం సందర్భంగా షూ పంపిణీ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** నల్లగొండ, వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ చింతపండు నవీన్(తీన్మార్ మల్లన్న)తన కూతురు జన్మ దినం సందర్భంగా ఆలేరు నియోజికవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులందరికీ తన స్వంత ఖర్చులతో "షూ"(బూట్లు) పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజున విద్యార్థులకు స్థానిక గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాలులో షూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి మహదేవరెడ్డి, హరిశంకర్ గౌడ్,అమ్మ అధర్య కమిటీ చైర్మన్లు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో ప్రమాదం మృతి చెందిన సదానందం

- మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో ఇవాళ మరోప్రమాదం చోటు చేసుకొని సదానందం అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాదం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సదానందం మృతదేహాన్ని చూసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరగడం బాధాకరమని, ఎక్స్ ప్లోజివ్ కంపెనీ యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంపెనీలో మిషినరిని పర్యవేక్షించి కొత్త టెక్నాలజీ మిషినరీ ఇంప్లిమెంట్ చేయాలని తెలిపారు.మృతి చెందిన కుటుంబానికి కంపెనీ యజమాన్యం ఆదుకోవాలని అన్నారు. ఈ ప్రమాదం పట్ల ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## గొర్లకాపరికి అండగా కురుమ సంఘం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో గొర్లకాపరికి అండగా కుర్మ సంఘం నాయకులు సపిడి సంపత్ కీ చెందిన 88 గోరెలను కుక్కలు కొరికి చంపడం జరిగింది. వారిని పరామర్శించిన కుర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్య,కుర్మ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భువనగిరి బీ ఆర్ స్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్, తదితరులు కలిసి కుర్మ సంఘం తరపున 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది. అదే విధంగా క్యామ మల్లేష్ తనవంతు సాయంగా 10,000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బురహానపురంలో గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ రాజకుమార్ గౌడ్, ఎస్సై బి సతీష్ గౌడ్





**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 12:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహానపురం గ్రామానికి చెందిన గడ్డం వెంకటరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 9న వేములవాడ రాజరాజేశ్వరి స్వామి దర్శనానికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి వెళ్ళిన వీరి ఇల్లు మంగళవారం పరిసర నివాసులు తాళం తెరిచి ఉండటం, కిటికీ అద్దాలు పగలగొట్టడం గమనించారు. వెంటనే బాధితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు.హుటాహుటిన ఇంటికి చేరుకున్న వెంకటరెడ్డి కుటుంబం బీరువాలో ఉన్న రూ.50 వేల నగదు, నాలుగు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించింది. ఈ మేరకు బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరిపెడ సీఐ రాజ్‌కుమార్ గౌడ్, ఎస్సై, బి సతీష్ , కోటేశ్వరరావు , క్లూస్ టీంతో సహా సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.

## మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజ్ గోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టె



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజ్ గోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టె...నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా ఇప్పుడు కూడా చెప్తున్నా..మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దు. ఇస్తామన్నమాట ఆలస్యమైంది. సమీకరణాలు కుదరటం లేదు అంటున్నారు. ఎందుకు కుదరటం లేదు సమీకరణలు??ఎవరు అడ్డుకుంటున్నారు రాకుండా?నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని,ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది.9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు.11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా.ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి.ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి.భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీగా పని చేశాను. నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను. నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు వెనుకబడి ఉంది. ప్రభుత్వ దవాఖానకు పోతే పేదోడికి న్యాయం జరగాలి, ప్రైవేటు ఆసుపత్రులు ప్రైవేటు పాఠశాలలు పేదవాడి రక్తం తాగుతున్నా యి. పేదవాళ్ల కండగా ఉండాలని నేను కష్టపడుతున్న.ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మును గోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు అంటున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

## మృతుడు గుజ్జ సిద్ధులు కుటుంబానికి బియ్యం,ఆర్థిక సహాయం

- అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుజ్జ సిద్ధులు నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ సభ్యులు యాదగిరిగుట్ట టౌన్ కార్యదర్శి ములుగు నరసింహ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ కట్టబత్తిని ఆంజనేయులు, యాదగిరిగుట్ట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, యాదగిరిగుట్ట మైనార్టీ టౌన్ అధ్యక్షులు మహమ్మద్ సలాం, శివరాత్రి మహేష్, అంకం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి)



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 12:** ఆగస్టు 18వ తేదీన బోనగిరి కోట పైన జరిగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ను తప్పకుండా హాజరు కావాలని యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి) ఆహ్వాన పత్రిక అందజేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ కోనూరు. సుధాకర్ గౌడ్ పంజాల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఐసిఏఆర్- ఐఐఎంఆర్ షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో ఉద్యాన రైతులకు శిక్షణ, పండ్ల మొక్కల పంపిణీ

**● శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల...**







**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 12:** మహబూబాబాద్ జిల్లా, మండలంలోని మల్యాల లో షెడ్యూల్డ్ కులాల రైతులకు "షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో" ఉద్యాన పంటల సాగుపై శిక్షణ, పండ్ల మొక్కల వితరణ కార్యక్రమం నిర్వహించబడింది.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు సూత్రీకరించిన " మిరపలో నల్ల తామర పురుగుల సమగ్ర యాజమాన్యం" పై కర పత్రికను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ సెంట్రల్ తెలంగాణ జోన్ హెడ్ డాక్టర్ సుచిత్ర మాట్లాడుతూ ఉద్యాన పంటల ఆవశ్యకత, ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్, భవిష్యత్తు వ్యాపార అవకాశాల గురించి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం చేస్తున్న పరిశోధనలు గురించి రైతులకు వివరించారు. రైతులకు మామిడి తోటల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం గురించి వివరించారు. అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయాలని, ఎరువుల వాడకం తగ్గించి, సహజ వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని, క్రమం తప్పకుండా రైతు వేదికలలో ప్రసారం చేస్తున్న శాస్త్రవేత్తల సలహాలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని తెలియజేశారు.జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు,కోకో సాగు అవకాశాలు,ఆయిల్ పామ్ పంట సాగుతో వచ్చే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఇస్తున్న ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త అధిపతి కత్తుల నాగరాజు వర్షాకాలం సాగుకు అనువైన అధిక దిగుబడి నిచ్చే కూరగాయ రకాల గురించి వివరిస్తూ, రైతులు మిరప తోటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. కె.వి. కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కవిత ఉద్యాన పంటలలో పురుగుమందులను విచక్షణారహితంగా మోతాదుకు మించి వాడకూడదని అలా వాడితే పురుగులకు నిరోధక శక్తి పెరిగి, రైతులు పాటించే సస్యరక్షణ చర్యలకు అవి లొంగవని తద్వారా పంట నష్టం అధికమవుతుందని తెలిపారు. పురుగుమందులను పిచికారి చేసిన తర్వాత వెంటనే పంటకోత చేపట్టరాదని,దానివల్ల పంట ఉత్పత్తిలో పురుగుమందుల అవశేషాలు ఎక్కువగా ఉండి క్యాన్సర్ కి దారితీస్తుందని తెలిపారు. శాస్త్రవేత్త క్రాంతి కుమార్ ఉద్యాన పంటలలో ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు సూచనలు చేశారు. అదేవిధంగా పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకూడదని, భూసార%శీ% కాపాడుకోవాలని తెలియజేశారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిరపను ఆశించే తెగుళ్లు కీటకాల సమగ్ర నివారణ గురించి రైతులకు వివరించారు. యూనివర్సిటీ సూత్రీకరించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే మిరపలో చీడపీడలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు. కె వి కే శాస్త్రవేత్త సుహాసిని మాట్లాడుతూ మామిడి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసే విధానాన్ని కూలంకషంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించిన పలువురు రైతులను శాస్త్రవేత్తలు అధికారులు సన్మానించారు.కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం హాజరైన రైతులందరికీ మామిడి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు,హెచ్.ఆర్.ఎస్. శాస్త్రవేత్తలు, కె.వి.కె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లతో అధికారంలోకి వచ్చి ప్రధాని అయిన నరేంద్ర మోడీ- ఎమ్మెల్యే?

**దేశంలో స్వయం ప్రతిపత్తి గల సంస్థలు బిజెపి పార్టీ కనుసైగల్లో పనిచేస్తున్నాయి?**

**కర్ణాటక రాష్ట్రంలో దాదాపు లక్ష బోగస్ ఉన్నట్లు గుర్తింపు**

**కర్ణాటకలో ఒకే ఇంట్లో 80 ఓట్లు,అందరికీ ఒకడే తండ్రి ఇది ఎలా సాధ్యం?**

**బిజెపి పార్టీ ఆర్థిక నేరగాలకు అండగా నిలబడుతుంది- ఎమ్మెల్యే శంకర్**

**భవిష్యత్తులో ఎవరు ఊహించని విధంగా రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారు**

**దేశం కోసం ప్రాణాలు అర్పించింది గాంధీ కుటుంబం మాత్రమే**

**దేశం మొత్తం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును ముక్తకంఠంతో వ్యతిరేకిస్తోంది**

**ఓట్ల గల్లంత విషయంలో టిఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోంది**

**రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు ఉదాహరణ మొదళ్ల గుడ గ్రామం లో చూడవచ్చు**

**మొదళ్ల గుడ గ్రామంలో దాదాపు 270 బోగస్ ఓట్లు ఉన్నాయి**

**త్వరలో పూర్తి వివరాలతో బోగస్ ఓట్ల వివరాలు మీడియాకు అందజేస్తాం - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 12:** కేంద్రంలో బిజెపి పార్టీ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారని విమర్శించారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ పనితీరుపై సందేహం వ్యక్తం చేస్తున్న ఇప్పటివరకు సరైన సమాచారం ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం అరెస్టుల పర్వం కొనసాగిస్తున్నారని దీనిని కాంగ్రెస్ పార్టీ పరంగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. గత ఎన్నికల్లో ఎన్నో అవకతవకలు జరిగాయని ప్రజల ముందుకు మా నాయకుడు రాహుల్ గాంధీ తీసుకువస్తే ఎలక్షన్ కమిషన్ వాటికి సమాధానాలు ఇవ్వడం లేదని అన్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ అన్ని ఆధారాలతో కర్ణాటక రాష్ట్రంలోని మహదేవపురా నియోజకవర్గంలో ఒకే ఇంటి నెంబర్ పై దాదాపు 80 ఓట్లు కలిగి ఉండడం ఏంటని వారందరికీ ఒకే తండ్రి గా పేరు నమోదు చేయడం చూస్తుంటే ఎలక్షన్ కమిషన్ ఎంత బాధ్యతగా పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఇలాంటి విషయాలు బయటపెట్టి నిలదీస్తున్న మా నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేశారని విమర్శించారు. ఇదే కర్ణాటక రాష్ట్రంలో దాదాపు లక్ష బోగస్ ఓట్లు ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ గుర్తించిందన్నారు. తప్పుడు మార్గంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ ని ఇదేమని ప్రశ్నిస్తే 300 మంది ఎంపీలను అడ్డుకొని అరెస్టులు చేస్తారా అని అన్నారు. అక్రమ అరెస్టులను దేశం మొత్తం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుంటే సోయిలేని బిఆర్ఎస్ పార్టీ ఎందుకు విమర్శించడం లేదని వాపోయారు. రాహుల్ గాంధీ బోగస్ ఓట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సమయంలో 5 లక్షల మంది ఓటర్లు ఆన్లైన్లో రాహుల్ గాంధీకి మద్దతు తెలపడం జరిగిందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చుకున్న తరువాత కట్టుదిట్టమైన భారత రాజ్యాంగంతో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒకే వ్యక్తికి ఒకే ఓటు అన్న నినాదంతో ఎన్నికల నిర్వహణ జరుగుతూ వచ్చింది కానీ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించి వారికి అనుకూలంగా ఉన్నవారికి బోగస్ ఓట్లు సృష్టిస్తున్నారని అన్నారు. దేశంలో స్వయం ప్రతిపత్తి గల సంస్థలు బిజెపి పార్టీ కనుసైగల్లో పనిచేస్తున్నాయని అదేవిధంగా ఎలక్షన్ కమిషన్ ను బిజెపి పార్టీ చెప్పు చేతుల్లో పెట్టుకొని వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు. దేశం బాగు కోసం అహర్నిశలు రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని బోగస్ ఓట్లపై పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ వాదన వినిపిస్తే 300 మంది ఎంపీలు కలిసి ఫిర్యాదు చేయడానికి వెళితే సామాన్య వ్యక్తులను అరెస్టు చేసినట్లు రాహుల్ గాంధీని ప్రియాంక గాంధీని, అఖిలేష్ యాదవ్ ను అడ్డుకొని అరెస్టు చేయడమేంటని ధ్వజమెత్తారు. భారతదేశ కోసం ప్రాణాలు అర్పించింది గాంధీ కుటుంబం మాత్రమేనని దేశంలో అన్యాయం జరుగుతోందని నిలదీస్తే అరెస్టులు చేస్తారా అని అన్నారు. ప్రధాని మోడీకి ఎలక్షన్ కమిషన్ తొత్తుగా మారిందని అలాగే గత ప్రభుత్వానికి కూడా పది సంవత్సరాలు కొన్ని సంస్థలుఅనుకూలంగా పనిచేశాయని గుర్తు చేశారు.భవిష్యత్తులో ఎవరు ఊహించని విధంగా రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని ఈ దేశంలో నిస్వార్థ నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. భారతదేశ ఆర్థిక నేరగాళ్లకు బిజెపి ప్రభుత్వం అండగా నిలబడుతోందని భవిష్యత్తులో వారి ఆటలు ఇంకా సాగవని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలకు ఉదాహరణ ఫరూక్నగర్ మండలంలోని మొదళ్ల గుడ గ్రామం అని చెప్పవచ్చు ఎందుకంటే ఆ గ్రామంలో 270 వరకు బోగస్ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని, అలాగే కాశిరెడ్డి గూడ గ్రామంలో కూడా 200 ఓట్లు ఒక కంపెనీలో పని చేస్తున్న వలస కార్మికుల వ్యక్తులపై ఉన్నట్లు గుర్తించామని ఇదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గంలోని దాదాపు 50 గ్రామాలలో బోగస్ ఓట్లు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ బోగస్ ఓట్ల వ్యవహారం పై ఆర్డీవోకు ఎమ్మార్వోలకు కంప్లైంట్ కూడా చేయడం జరిగిందని త్వరలో మీడియా ఆధ్వర్యంలో బోగస్ ఓట్లకు సంబంధించిన సమగ్ర సమాచారం వివరించనున్నట్లు తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ వ్యానులోని విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత ఆరెగూడెం రూట్లో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్ళగా దానిలో సుమారుగా 25 నుంచి 35 మంది విద్యార్థులు ఉన్నారు.వారిని ఎగ్జిట్ డోర్ నుంచి కిందకు సురక్షితంగా కిందకు దింపిన స్థానికులు.హుటా హుటిన ప్రిన్సిపల్ మరియన్న ఘటన స్థలానికి చేరుకొని పిల్లలని మరొక స్కూల్ బస్సులో గమ్యస్థానాలకు పంపించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాగల 72 గంటల్లో భారీ వర్షాలు

**● అవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లొద్దు ● తహసీల్దార్ రమేష్ బాబు**



**తొలి అక్షరం/నర్సింహులపేట. ఆగష్టు. 12:** రాబోయే 72 గంటల్లో మన మహబూబాబాద్ జిల్లాలో చాలా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాబట్టిప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితిలో తప్ప బయటికి ఎక్కడికీ వెళ్ళవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో రైతుల సమస్యలపై న్యాయ సేవా అధికార సంస్థ అవగాహన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశానుసారం రామన్నపేట మండలం రైతు వేదికలో నిర్వహిస్తున్న వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం అగ్రి లీగల్ ఎయిడ్ కక్లినిక్లో హాజరైన రైతుల సమస్యల గురించి ఉచిత సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా భూ సమస్యలు భూమి కొలతలు పానీలు నకల్ గురించి రైతు చట్టాల గురించి ఉచిత న్యాయ సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. పి.ఎల్.బి కానుగంటి శ్రీశైలం మంగళవారం రోజు 10 మంది రైతులు హాజరై అవగాహనను పొందినారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఘనంగా సన్మానించిన శివాజీ యువజన సంఘం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తన కుమార్తె జన్మదినం సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు %-% విద్యార్థినులకు తన స్వంత ఖర్చులతో "షూలు (బూట్లు)" పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు ఆయన ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంకు విచ్చేశారు. ఆయనకు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, సభ్యులు లోడి రవి, ఎండీ షానూర్, షఫీ, లోడి మహేష్, చేపూరి సోమేశ్వర్ సాయి, లోడి ప్రదీప్, కోరే దుర్గప్రసాద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సీఐ జె హనుమంత్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల పోలీసు స్టేషన్లో విధులు నిర్వహించిన లింగయ్య ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీస్ కంట్రోల్ రూమ్ కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆత్మకూరు (ఎం)పోలీస్ స్టేషన్ కి ఎస్హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన జె హనుమంతు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పోలీసు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎగ్గిడి సంపత్ కుటుంబానికి అండగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం

**- లక్ష రూపాయల సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఎగ్గిడి సంపత్ కురుమ అనే గొర్రెల కాపరి యొక్క వంద గొర్రెలు కుక్కల దాడి వల్ల మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం, రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేశం, కురుమ సంఘం సభ్యుల సమక్షంలో ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకొని ఓదార్చి, వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయన్నీ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా విషయాన్ని తెలిపి,ప్రభుత్వం నుండి సహాయం అందవిధంగా చేయాలన్నారు.



# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభ




**● గత 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ముదిరాజులను గ్రూప్-డి నుండి గ్రూపు-ఏకు మార్చడం ● సమాజ శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన మహానుభావుడు పండుగల సాయన్న ముదిరాజ్ ● పీహెచ్డీ మెరిట్ విద్యార్థులకు మెమెంటోలు అందజేసిన ముదిరాజు జాతిరత్నం కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 12:** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజు జాతిరత్నం ఎంపీ కాంటెస్టెడ్ నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో 33 జిల్లాల ఇన్చార్జిలు 119 నియోజకవర్గ కాంసెన్సీ ఇన్చార్జిలు 33 జిల్లాల మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు బహిరంగ సభ తో పాటు ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పిహెచ్డి పూర్వ విద్యార్థులకు మెరిట్ సాధించిన విద్యార్థులను సన్మానించి వారికి షీల్డ్ మెమొంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమానికి నలుమూలల నుంచి టీఎంపీఎస్ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ముఖ్య ఉద్దేశం గత 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ముదిరాజుల డి గ్రూప్ నుండి ఏ గ్రూపు చేర్చడం ఆర్థిక సామాజిక విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు పెద్దపీట వేయాలని గౌరవ ముఖ్యమంత్రి సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్తానని నీలం మధు ముదిరాజు అన్నారు. త్వరలో బీసీలతో చర్చించి అన్ని కులాలను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు, సుమారు 119 నియోజకవర్గాలలో 25 నియోజకవర్గాలలో గెలిచే సత్తా ఉంది. జనాభా దామాషా ప్రకారం బీసీ బిడ్డలమైన ముదిరాజులకు ప్రస్తుత డిమాండు స్థానిక సంస్థలలో ఎంపిటిసి జడ్పిటిసి మరియు ఎమ్మెల్సీలు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని అన్నారు. నేటి యువతరానికి ఒక స్ఫూర్తి ఆనాటి పండుగ సాయన్న బడుగు బలహీన వర్గాలకు నాయకుడు ఈనాటి యువతరానికి మార్గదర్శి దిక్సూచి యువ నాయకుడు సమాజం శ్రేయస్సు తన శ్రేయస్సుగా అన్ని కులాలకు అండగా నిలుస్తున్న నాయకుడు ముదిరాజుల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని నీలమ్ మధు ముదిరాజ్ అని అన్నారుఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ గా మంగ అశోక్ ముదిరాజ్ జాయింట్ సెక్రెటరీ గడ్డమీద రమేష్ ముదిరాజ్, తెలంగాణ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జూపల్లి అనసూయమ్మ, కోశాధికారి కొండ యాదయ్య, తెలంగాణ పోరాట సమితి కార్యవర్గం, మానపాటి ప్రదీప్ కుమార్ కోడి చర్ల యాదయ్య కూతల వేణుగోపాల్ ,డాక్టర్ మారిపల్లి నరసింహ ముదిరాజ్ డాక్టర్ శివకుమార్ ముదిరాజ్,, మంగ వెంకటేష్, రాయికల్ నర్సింలు ముదిరాజ్, భరత్ శ్రీశైలం మరియు రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారుడు మారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కాసా బోయిన శేఖర్ ముదిరాజ్ రంజిత్ ముదిరాజ్ మహేష్ ముదిరాజ్ హైకోర్టు న్యాయ వాది ఆంజనేయులు ముదిరాజ్, ఇక ఈరోజు తెలంగాణ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షాద్నగర్లో, ఎన్ ఎమ్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు పండుగ సాయన్న ప్రతి ఒక్కరికి ఆదర్శం ముదిరాజులు. ఏ కార్యక్రమం చేసిన పండుగ సాయన్న స్ఫూర్తి తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి పండుగ సాయన్న మొదట పూలమాలతో నమస్కరించి తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జండా ఎగరవేశారు. రాబోవు యువతరానికి తొలి అడుగుగా మారాలని, మన హక్కులను మనం సాధించుకోవాలని అన్నారు.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం


**● ట్రంప్‌కు మోడీ దాసోహం కావొద్దు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని, ట్రంప్ కు దేశ ప్రధాని మోడీ దాసోహం కావొద్దని, ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. మంగళవారం రోజున ఆత్మకూరు(ఎం) మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి 73 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐలో చేరి ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో యూనివర్సిటీ అధ్యక్షుడిగా, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులుగా, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా, అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా అంచలంచెలుగా బాధ్యతలు నిర్వహించిన మార్క్సిస్టు మేధావి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం విషయంలో, మతోన్మాదం విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన దేశానికి అనువయింప చేస్తూ దిశ, దశను నిర్దేశించారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికన్ అధ్యక్షులు ట్రంప్ కు మోకరిల్లిపోతున్నదని, అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారతదేశాన్ని మార్చాడని అన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి మన దేశం మీద రోజుకో పద్ధతిన టారిఫ్ లు విధిస్తూ తన పెత్తనాన్ని చెలాయిస్తున్నదని అన్నారు. రష్యా-ఉక్రెయిన్,పాలస్తీనా-ఇజ్రాయిల్, ఇరాన్-ఇజ్రాయిల్, ఇండియా-పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధాలు చేపిస్తూ, ఆయుధాల వ్యాపారాన్ని చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతాన్ని కలిగిస్తున్నదని అన్నారు. భారత ప్రభుత్వం ఇటీవల అమెరికాతో చేసుకున్న వ్యవసాయ, పాడి ఉత్పత్తుల దిగుమతుల వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, నాయిని పుల్లారెడ్డి, జోగు నారాయణ బాబు, మారుపాక మహేష్, ఉప్పల యాదయ్య, ఉప్పల నరసయ్య, మల్లయ్య, వెంకటరెడ్డి, బి సాయిబాబు, బుగ్గ రాములు, నాయని పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పలు స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం

**● కార్యక్రమాన్ని నిర్వహించిన భాజపా పట్టణ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్ ● దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం మన భాధ్యత: అందె బాబయ్య ● కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పట్టణ భాజపా నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 12:** దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహానుభావులను, తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టి మనందరికీ స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన సమరయోధులను స్మరించుకోవడం మన బాధ్యత అని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్చార్జి అందె బాబయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా కార్యక్రమానికి భాజపా షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరీభూషణ్ పటేల్ అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం ఈరోజు షాద్ నగర్ మున్సిపాలిటీలోని జానంపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రారంభమైంది. అనంతరం పట్టణంలోని వివిధ విగ్రహాల వద్ద కూడా శుద్ధి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా చేపట్టబడింది. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం తిరంగా యాత్ర ఇన్‌ఛార్జ్ చెట్ల వెంకటేష్ నేతృత్వంలో, భూత్ అధ్యక్షుడు ఆంజనేయులు మరియు శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్ మఠం ఋషికేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత. విగ్రహాల శుద్ధి కేవలం శారీరక శుభ్రత మాత్రమే కాదు, వారి ఆలోచనల పట్ల మన గౌరవానికి ప్రతీక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్,వంశీ కృష్ణ,అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ మాల్చలం మురళి, జంబుల నర్సిములు, కాసోజు శివ లీగల్ అడ్వైజర్, మంగవిజయ్, శివశంకర్, గుడాలరమేష్, శ్రీనాథ్, మనోహర్, రామకృష్ణ మరియు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద పూలమాలలు సమర్పించి, శుభ్రపరిచే పనుల్లో పాల్గొన్నారు.

# బీహార్ ఓటర్ చోరీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి: సిపిఎం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 12:** బీహార్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్రమంగా లక్షలాది ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సమస్థ అనే విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేసిన పని దేశంలో రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం అయినాయి అనడానికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్ లో పేర్లు ఉండగా. 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయనిన్నారు. ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని వారు అన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారనిన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి ఇలాంటి తప్పుడు పద్ధతులను అవలంబిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, నాయకులు బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్, గొరిగే సోములు, మునికుంట్ల లెనిన్,గంటపాక శివకుమార్, శానగొండ రామచంద్రం, ఆముద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, గాదెకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఒక గొప్ప రాజకీయ,సామాజిక,ఆర్థిక మేధావి

**ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** సీతారాం ఏచూరి 67 వ జయంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. తదనంతరం జరిగిన మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారామ్ ఏచూరి భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి ఇటీవలి కాలంలో చెల్లా చెదురుగా ఉన్న బిజెపి యెతర పార్టీలన్నింటిని ఐక్యం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఒక గొప్ప రాజకీయ ఆర్థిక వేత్త సీతారాం ఏచూరిని దేశం కోల్పోవడం దేశ రాజకీయాలకు తీరని నష్టం అని అన్నారు. గత దశాబ్ద కాలంగా దేశాన్ని,దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్న మతోన్మాద ఏజెండాకు ఎదురునిలిచి ఒక వైపు పోరాడుతూనే, మరోవైపు దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసే ఒక మహత్తర కృషి జరిపిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి అని,ఆయన 1975లో దేశంలో విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించి క్రమ క్రమంగా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయ స్థాయిలో నాయకత్వం వహించి నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీని గడగడలాడించి , అతి చిన్న వయసులోనే 1983లో సిపిఎం కేంద్ర కమిటీకి ఎన్నికైన పోరాట పటిమగల నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. సనాతన ధర్మాన్ని,ఆచార సంప్రదాయాలను పాటించే నేపధ్యం గల బ్రాహ్మణీయ కుటుంబం నుండి వచ్చి, వాటిని పటాపంచలు చేసి పేదలు వ్యవసాయ కార్మికులు, కష్టజీవులు,కార్మికులు హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి సుమారు 50 ఏళ్ల పాటు వెను తిరగకుండా దేశ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగిన వారి జీవితం నేటి యువతకు ఆదర్శం అని, నిక్కచ్చిగా మాట్లాడడం, వెన్ను చూపని ధీరత్వం ఆయనను దేశ రాజకీయాల్లో ఒక శక్తిగా నిలబెట్టింది అని, తెలుగు, ఇంగ్లీషు,బెంగాలీ, మలయాళీ, ఉర్దూ భాషల్లో వారికున్న ప్రావీణ్యం ప్రపంచ రాజకీయాల్లో జోక్యం చేసుకునేలా కీలకంగా మార్చింది. నేపాల్ లో మావోయిస్టు పార్టీ ఆయుధాలను వదిలి పార్లమెంటరీ రాజకీయాల్లో ప్రవేశించిన సమయంలో సీతారాం ఏచూరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగిందని,భారత పార్లమెంట్ కు రాజ్యసభ సభ్యుడిగా రెండుసార్లు ఎన్నికైన వారు పోషించిన పాత్ర అధికారపక్ష ,విపక్ష సభ్యులతోపాటు ప్రజలందరూ తనవైపు మల్లే విధంగా చేసింది వారి రాజ్యసభ సభ్యుడుగా పదవి విరమణ సందర్భంగా అధికార పక్షం విపక్షం సభ్యులు వారు మళ్ళీ రాజ్యసభకు రావాలని కోరిన తీరు వారు రాజ్యసభలో లేకపోవడం తీరని లోటుగా భావించి కొందరు సభ్యులు కన్నీరు పెట్టిన వారి పోరాట పటిమ,దార్శనికతను గుర్తు చేస్తున్నాయి అని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా జరిగే ప్రతి ఆందోళనకు మద్దతు ఇవ్వడమే కాకుండా ప్రత్యక్ష,పరోక్ష సహకారాన్ని అందించి ఆందోళనలను విజయవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడంలో కీలక భూమిక పోషించారని అన్నారు. వారి ఆశయ స్ఫూర్తితో నేడు రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సంస్థలను,రాజ్యాంగాన్ని కాపుడుకోవాలని, నానాటికి సమాజంలో పేరుకు పోతున్న సామ్రాజ్య వాదాన్ని అరికట్టాలని, సమాజంలో రూపాంతరం చెందిన దోపిడీని అరికట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్,రావణ్ , చౌడబోయిన యాదగిరి, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, గ్యార భాస్కర్, గ్యార అశోక్, దండు ఐలయ్య , రామచర్ల సిద్ధులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు .

# యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స విజయవంతం




**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 12:** కాళ్ల నరాల్లో రక్తం గడ్డకట్టే (బ్లడ్ క్లాట్) వ్యాధికి యశోద ఆసుపత్రిలో చేసే "మెకానికల్ థ్రాంబెక్టమీ" చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. మంగళవారం హనుమకొండ కాళోజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. కాళ్ల నరాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని, అయితే చాలామంది ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తారని డాక్టర్ ప్రభాకర్ చెప్పారు. సరైన సమయంలో చికిత్స అందించకపోతే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సమస్యకు మైక్రో సర్జరీ పద్ధతిలో చిన్న కోత పెట్టి, నరాల్లో పేరుకుపోయిన రక్తం గడ్డలను తొలగించే చికిత్స యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ఆయన వివరించారు. జూన్ 14న వరంగల్‌లోని రంగయపల్లెకు చెందిన 68 ఏళ్ల చిర్ర సరోజన అనే మహిళకు మెకానికల్ థ్రాంబెక్టమీ చేసి, ఆమెను పూర్తి ఆరోగ్యంగా కాపాడగలిగామని తెలిపారు. ఈ వ్యాధి ముఖ్యంగా నిత్యం కూర్చొని ఉండటం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్ల వల్ల వస్తుందని ఆయన అన్నారు. కాబట్టి క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం, సిగరెట్, మద్యపానానికి దూరంగా ఉండటం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా శస్త్రచికిత్స విజయవంతమైన సరోజన మాట్లాడుతూ యశోద ఆసుపత్రిలో చేసిన ఆపరేషన్ తర్వాత తాను ఆరోగ్యంగా ఉన్నానని, తమకు సహకరించిన డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. యశోద ఆసుపత్రి ఇప్పటికే 30కి పైగా ఇలాంటి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిందని డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఘనంగా రాయల్ డయాగ్నొస్టిక్ సెంటర్ అధినేత షఫీ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన రాయల్ డయాగ్నొస్టిక్ సెంటర్ అధినేత మొహమ్మద్ షఫీ జన్మదినం సందర్భంగా మైనారిటీ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ షానూర్ బాబా వారికి శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు మైనారిటీ జర్నలిస్టు ఇబ్రహీం, సుజావద్దీన్, రెహమాన్, రషీద్, ఫిరోజ్, మిస్బ, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యశ్రీ పుట్టినరోజు సందర్బంగా విద్యార్థులకు అన్నం ఏర్పాటు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గర్షకోట శ్రీనివాస్ కూతురు నిత్యశ్రీ పుట్టినరోజు సందర్బంగా తను చదువుతున్న ప్రాథమిక పాఠశాలలో తోటి స్నేహితుల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.అనంతరం విద్యార్థులకు అన్నం ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు.వారి స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయులు మోహన్, వేణు, మరియు శ్రీనివాస్, ఎల్లయ్య మచ్చగిరి,సంతోష్, జంగులు, రాజు, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.కొల్లూరు గ్రామంలో సీసీ రోడ్ల పనులకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, శంకుస్థాపన చేసి,రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## భారీ వర్షాల వల్ల జాగ్రత్తగా ఉండాలి

**- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 12:** భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా (ఇంచార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాలలో అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని,ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.జిల్లా, మండల స్థాయి అధికారులు తమ,తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

- **షాద్ నగర్ బాలికలా వసతి గృహంలో టఏఐ ఎస్ ఎఫ్ఊ90వ ఆవిర్భావ దినోత్సవ వేడుక**
- **ఏఐఎస్ఎఫ్ జండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్నియోజకవర్గం లో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించి దీనికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ హాజరయ్యారు. అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్ జెండా ఆవిష్కరించారు. అలాగే విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చవాన్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబృద్దీన్, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది .బ్రిటీష్ సామ్రాజ్యవాదుల బానిసచేర నుంచి మాతృభూమి విముక్తికై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించిస్వాతంత్ర్యము మా జన్మహక్కు అని మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరులను బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా - విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం - చదువుకై పోరాడుతాం అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, బి.ఈడి లో బి.కామ్ విద్యార్థులకు అవకాశం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించింది ఏఐఎస్ఎఫ్. శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, ప్రభుత్వ విద్యను, సెక్యులరిజాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని, సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్) 89 వసంతాలు పూర్తిచేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి విద్యార్థులతో కేక్ కట్ చేయించడం జరిగింది. విద్యార్థి విద్యార్థులకు అరటి పండ్లు పంచడం జరిగింది. విద్యార్ధిని విద్యార్దులకు, మిత్రులకు ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు... ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ కమిటీ.. సాయి చవాన్, రాహుల్, అరుణ్, ప్రకాష్, సునీల్, గణేష్, గర్ల్స్.. అంకిత, నిఖిత, నందిని, స్వాతి, పవిత్ర, పల్లవి, తదితరులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# మునిపంపుల గ్రామంలో ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తు చేయాలి


**అధికారులు స్పందించి ప్రజలను ప్రాణాలు కాపాడాలి**

**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**

**సిపిఎం ఆధ్వర్యంలో ధ్వంసమైన రోడ్ల పరిశీలన- నిరసన**







**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 12:**మునిపంపుల గ్రామంలో అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న గుంతల రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేసి సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలతో కలిసి ధ్వంసమైన రోడ్డును పరిశీలన చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల మూలంగా గ్రామంలో రోడ్డు ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలుగా మారి వర్షం నీటితో చెరువును తలపిస్తుందన్నారు. రోడ్డు మొత్తం బురదమయంగా మారి చిత్తడి చిత్తడిగా మారి కనీసం నడవలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీకి చెందిన డ్రైనేజీపై రోడ్డు కుంగడం మూలంగా పెద్ద రంధ్రం రోడ్డు మధ్యలో పడడంతో ద్విచక్ర వాహనాలతో ప్రమాదాలు జరుగుతున్నయని అన్నారు. పలు మార్లు అధికారులకు విన్నవించినాస్పందించకుండా పెడచెవిన పెడుతున్నారని వాపోయారు. వెంటనే ఆర్%డ%బి మరియు పంచాయతీరాజ్ అధికారులు చొరవ చూపి గూనలు వేయించి రోడ్డు ధ్వంసం అయిన ప్రదేశాల్లో మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. నాల్గవ వార్డులో వర్షం మూలంగా ఇండ్లలోకి నీరు వచ్చిన కుటుంబాలను పరామర్శించడం జరిగింది. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖా కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, నాయకులు గంటెపాక శివకుమార్, బూడిద బిక్షం, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, ఎండి మైనొద్దీన్, గునుగుంట్ల సత్యనారాయణ, జంపాల ఉమాపతి పులిపలుపుల నాగార్జున, మేడి భాషయ్య, కుక్కడపు స్వామి,జోగుల సాయికుమార్, పొన్న ఉప్పలయ్య,బత్తిని సందీప్, బొడ్డుపల్లి సంధ్య, ఖమ్మంపాటి ఉప్పలయ్య, శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో షాద్ నగర్ డబుల్ బెడ్ రూములు

- **డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**
- **త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు సంసిద్ధం**

**తొలి అక్షరం/షాద్ నగర్ ఆగస్టు 12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రశాంత్ నగర్ లో ప్రభుత్వం గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. మంగళవారం షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ ఆదివాసి గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం తదితరులు సాయంత్రం డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అపార్ట్మెంట్లు అనేక కిటికీ అద్దాలు ధ్వంసం కావడం, అపార్ట్మెంట్ చుట్టూరా పిచ్చి మొక్కలు పేరుకుపోవడం, అనేక చోట్ల పగుళ్లు రావడం సిమెంటు పెచ్చులు ఊడిపోవడం రోడ్లు అధ్వానంగా మారడం, ఇంకా అనేక సౌకర్యాలు లేకపోవడం లాంటి సమస్యలతో పాటు వాటర్ ట్యాంక్స్ చెల్లాచెదురుగా పడిపోయి ధ్వంసం కావడం లాంటి పరిస్థితులను పరిశీలించారు. పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేరేందుకు ఇండ్లను అందుబాటులోకి తీసుకువచ్చి అన్ని సౌకర్యాలు వసతులతో వాటిని సిద్ధం చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ నేపథ్యంలో ఇక్కడి పరిస్థితులు పరిశీలించేందుకు వచ్చినట్లు రఘునాయక్ మీడియా తెలిపారు. పరిస్థితులు ఇక్కడ చాలా అధ్వానంగా మారాయని చెప్పుకొచ్చారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ మేరకు అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ తదితరులను రప్పించడం జరిగిందని అప్పట్లో ఆయా సౌకర్యాలు సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కొంత బడ్జెట్ను కోరడం జరిగిందని, ఎమ్మెల్యే కృషితో ఏడు కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని అయితే గతంలో ఇక్కడ చేపట్టిన పనులకు వాటి అవసరాలకు ఈ నిధులను వాడుకున్నారని దీంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అడ్డంకులు ఏర్పడ్డాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే ఎంతో కష్టపడి ఇండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని రఘునాయక్ చెప్పుకొచ్చారు. అయితే ఇక్కడ పరిస్థితులు బాగా లేవని ముఖ్యంగా కొన్ని అపార్ట్మెంట్లోని ఇండ్లు ఎవరు పడితే వారు తాళాలు వేసుకుని వెళ్లిపోయారని పలు ఎందుకు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు అసలు ఆ ఇల్లు ఎవరివి తెలియకుండా పోయిందని అంత అస్తవ్యస్తంగా ఉందని కాంగ్రెస్ బృందం పరిశీలనలో వెల్లడైనట్లు తెలిపారు. ప్రస్తుతం పేద ప్రజల కోసం నిర్మించిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే అన్ని పనులు చేయించి అన్ని సౌకర్యాలు కల్పించి వీటిని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వ అధికారులు సంసిద్ధం అవుతున్నట్లు వారు ప్రకటించారు.



## సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహప్రతిష్టాపన కార్యక్రమం

**మన..ఆత్మగౌరవాన్ని మహబూబాబాద్ జిల్లాలో గౌడబిడ్డల ఐకమత్యాన్ని చాటాలి: గునిగంటి.కమాలకర్ గౌడ్.**



**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 12:** ఈనెల ఆగష్టు16వతేదిన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విజయవంతం చేయాలని గౌడ యువజన సంఘం జిల్లా సలహాదారులు గండి.వీరేందర్ గౌడ్,మండ.విక్రమ్ గౌడ్,గంధసిరి.వేణు గౌడ్,చిర్ర.సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహఆవిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించి గౌరవ అధ్యక్షులు నలమాస.సాయి గౌడ్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బండిదీపక్ గౌడ్ ఆధ్వర్యంలో కిరణ్ గౌడ్, వీరభద్రం గౌడ్ అధ్యక్షతన నర్సింహులపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. **నర్సింహులపేట గౌడ యువజన సంఘం మండల కమిటీ ఏకగ్రీవం** గౌరవఅధ్యక్షులు-దోమల.యాదగిరిమండల అధ్యక్షులు-దోనికేన. ఉపేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి-భట్టుపల్లి.అర్జున్ గౌడ్ ఉపాధ్యక్షులు-మేరుగు.నరేష్ ఉపాధ్యక్షులు-బత్తిని.సతీష్కార్యదర్శి-జక్కి.యాకసాయికార్యదర్శి-కోల.యాకన్నకోశాధికారి-చల్లమల్ల.భాస్కర్ మండల ముఖ్య నాయకులు వీరన్న గౌడ్ గౌడ సంఘం సొసైటీ నాయకులు మండల గౌడ సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యత జీవనశైలి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్ట్.12:** ప్రతి సంవత్సరం ఆగస్టు 12న "ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం" జరుపుకుంటారు. అందులో భాగంగా మంగళవారం పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజి నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆదేశానుసారం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఇంటెన్సిఫైడ్ ఐ సి క్యాంపెయిన్ అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ హెచ్ఐవి అండ్ ఎయిడ్స్, ఇంజక్షన్ యూత్ డే డిస్ట్రిక్ట్ స్టేటస్ యువజన దినోత్సవం నిర్వహించి మాట్లాడుతూ యువతలో సామాజిక బాధ్యత, సృజనాత్మకత, ఆరోగ్యకర జీవనశైలి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.ఈ సంవత్సరం థీమ్ " యూత్ ఫర్ క్లైమేట్ యాక్షన్ / పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర" గా నిర్ణయించబడిందని, ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, అవగాహన శిబిరాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక, పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.యువతే దేశ భవిష్యత్తు. ఆరోగ్యవంతమైన సానుకూల ఆలోచనలు, సమాజ సేవా భావం ఇవన్నీ యువతలో ఉండాలి.మత్తు పదార్థాల నివారణ,ఆరోగ్య సంరక్షణలో యువత చురుకుగా ముందుకు రావాలి" అని అన్నారు. విద్యార్థులందరికీ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. యువసంఘాలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డిప్యూటీ డెమో కే. ప్రసాద్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, ఐ సి టి సి కౌన్సిలర్ రమేష్, డాక్టర్ వినోద్ కుమార్, సాంబశివరావు,కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ నాయక్, ఎన్సిసి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు,అధ్యాపకులు, కౌన్సిలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రావణమాసం అంగారక సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు

**ముఖ్య అతిథిగా షాద్ నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్**

**ఈ చతుర్థి రోజు అన్నదాత భగవాన్ దాస్ మాలాని**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 12:** శ్రావణ మాసం అంగారక సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు. ఈరోజు అన్నదాత భగవాన్ దాస్ మాలాని.సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వన్నాడ వెంకటేష్ గౌడ్, మురళీమోహన్( అప్పి), బీసీ నాయకుడు కత్తి శేకరప్ప దంపతులు, బిఆర్ఎస్ నాయకులు నందకిషోర్, ఏ అభిలాష్, అంతటి కోటిలింగం గౌడ్, పోలే రాజేశ్వర్, గోపాల్, శ్రీధర్, ఆగిరు కృష్ణయ్య దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు,శేఖర్ రెడ్డి దంపతులు, ఏ.సాగర్ కామాక్షి దంపతులు,మాణిక్ ప్రభు రాధా దేవి దంపతులు, కొట్ర అక్షిత్ దంప తులు, గజవాడ నరసింహులు, ఆర్యవైశ్య మాజీ అధ్యక్షుడు యంసాని శ్రీనివాస్, ఇరువీటి నవీన్, దండు రామ్మోహన్, పి. బుచ్చి రాములు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.


# రేవంత్ సర్కార్ పైనే ఉద్యమకారుల ఆశలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 12:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైనే ఉద్యమకారుల ఆశలు చిగురుస్తాయని నమ్మకం ఉందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు కాలంలో ఉద్యమకారులు నష్టపోయారని ప్రతి చోట ఉద్యమకారులు నేలకొరుగుతున్నారని గమనించిన రేవంత్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం సంతోషించామని కానీ వెంటనే అమలు చేసి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చినట్లయితే ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

- **కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాజరైన రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ కృష్ణారావు, డిజిపి జితేందర్ హాజరైనారు.**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 12:** వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం మాట్లాడుతూ రాబోయే భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం,రానున్న మూడు రోజులు అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని,హైదరాబాద్ తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని,భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని,అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలి,ఎన్డీఆరెఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి,విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్ఫర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి,హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలి,24 గంటలు అందుబాటులోఉండాలనీ,అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి.స్కూల్స్, కాలేజీలు,ఐటీ సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని,భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్,అదనపు కలెక్టర్ రెవెన్యూ కే అనిల్ కుమార్ రెవెన్యూ డివిజనల్ అధికారులు తొర్రూరు, మహబూబాబాద్ గణేష్, కృష్ణవేణి జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,డిపిఓ హరిప్రసాద్, పిఆర్ విద్యాసాగర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి పవన్ కుమార్ అన్ని జిల్లాల విభాగాల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షులుగా పుట్టల జానయ్య



**తొలి అక్షరం/మిర్యాలగూడ ఆగస్టు 12:** దళిత జర్నలిస్టుల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షులుగ వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్టల జానయ్య ను నియమిస్తున్నట్టు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ జానయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను నాపై నమ్మకంతో ఉంచినందుకు అహర్నిశలు కష్టపడి జిల్లాలోని దళిత జర్నలిస్టుల సమస్యలపై అణువణువు పోరాడుతూ అందరినీ ఏకతాటిపై తీసుకువస్తానని అన్నారు. సెప్టెంబర్ లో జరగబోయే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి తన వంతు సహాయంగా కష్టపడతానని అన్నారు.అదేవిధంగా మరొకసారి దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశ పోగు జాన్. ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ కి ధన్యవాదాలు తెలిపారు

# సిఐటియులో చేరిన అంగన్వాడీలు

- **అంగన్వాడీల సమస్యలపై 18న కలెక్టరేట్ ఎదుట ధర్న**
- **సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపు**




**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు12:** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారి మీద పని భారాన్ని పెంచుతూ కనీస వేతనాన్ని ఇవ్వకుండా శ్రమను దోపిడీ చేస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగల రమేష్ అన్నారు. మంగళవారం పరకాల లోని గ్రెన్ మార్కెట్ ఆవరణలో అంగన్వాడీల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించాలని విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలని ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో నడపడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వరాదని, ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.


**బిఆర్టియు నుండి సిఐటియులో చేరిక**

ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టుకు చెందిన 200 మంది టీచర్స్ మరియు హెల్పర్స్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు యూనియన్లు మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సమక్షంలో చేరారు అంగన్వాడీల సమస్యల పరిష్కారం సిఐటియు ద్వారానే సాధ్యమని వారు అన్నారు ఐసిడిఎస్ పరిరక్షణ కోసం సిఐటియు గత 40 సంవత్సరాలుగా పోరాటం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు కంకణాల ప్రసన్న, జోష్న, అనిత, సునంద, మల్లికాంబ, మాధవి,శశిరేఖ, పూల, రాణి, రజిత,సంధ్య, రాజమ్మ, అనిత, రజిత, లతోపాటు టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం: డిఆర్డిఎ డిఆర్ డిఓ మేన శ్రీను




**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు12:** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, దానికి అనుగుణంగా పని చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను సిబ్బందికి సూచించారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లోని సమావేశ మందిరంలో హసన్ పర్తి మండల సెర్ప్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ డిఓ మేన శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన మహిళలందరినీ పొదుపు సంఘంలో చేర్పించాలని, వృద్ధులను, కిషోర బాలికలను, దివ్యాంగులను గుర్తించి పొదుపు సంఘాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం దీనిని ఆగష్టు 11 నుండి 30 వరకు ప్రత్యేక డ్రైవ్ గా తీసుకుందని తెలిపారు. దీనికి అనుగుణంగా పనిని పూర్తి చేసి, సభ్యుల వివరాలు ఈ నెల 30 వరకు ఆన్లైన్లో పొందు పర్చాలని సూచించారు.ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాల గురించి వివరించి, వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా మహిళలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ డిఓ బొజ్జ వెంకటేశ్వర్లు, శాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు పిట్టల స్వప్న, ఏపీఎం దాసరి నారాయణ, కమ్యూనిటీ కో..ఆర్డినేటర్లు దుర్గం అనురాధ, అరుణ, సదానందం, మండల సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు, వివోఏ లు పాల్గొన్నారు.



# రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకై చర్యలు

- **టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి**

**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు12:** తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఏ) ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై, మంగళవారం హైదరాబాద్లో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు, సీసీఎల్ఏ తెలంగాణ అసిస్టెంట్ సెక్రెటరీగా ఉన్న వి. లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, ఉద్యోగుల సమస్యల సంబంధించిన అంశాలపై చర్చించారు. అందులో భాగంగా జిపిఓ ఆర్డర్ల గురించి, ప్రొబేషన్ డిక్లరేషన్, సర్వీస్ రెగ్యుల రైజేషన్, ఉద్యోగుల నూతన హెల్త్ పాలసీ, తెలంగాణ ఇంక్రిమెంట్ 200 పెంపు, 30 శాతం పిఆర్సి కొరకై, 61యేండ్ల వారసుల ఉద్యోగాలు, అలాగే పూర్వ వి.ఆర్.ఏ ల సమస్యలపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ప్రస్తావించిన అంశాలపై టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు లచ్చిరెడ్డి స్పందిస్తూ, ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటు వస్తున్నామని, ఉద్యోగులు అందరూ ధైర్యంగా ఉండి, మంచిగా పనిచేస్తూ ఇటు రెవిన్యూ శాఖకు, అటు ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. ఇప్పుడు త్వరిత గతిన జిపిఓ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని, తరువాత హెల్త్ పాలసీ విధి విధానాలు, అలాగే 61 సంవత్సరాల వారసుల సమస్యలు, ఇలా అన్ని ఒక్కొక్కటిగా త్వరలోనే పరిష్కరించడం జరుగుతుంది అని హామీ ఇచినట్లు నాయకులు మీడియాకు తెలిపారు.